# ఇంజనీరింగ్‌లో అంతర్విభాగ పరిశోధనలు కీలకం

## డిఎస్‌టి స్తుతి కార్యక్రమంలో గీతం ఇంజనీరింగ్ డీన్

రుషికొండ, ఏప్రిల్ 6, ప్రభాతవార్త



ఇంజనీరింగ్ నూతన ఆవిష్కరణలకు అంతర్ విభాగ పరిశోధనలు కీలకమని ముఖ్యంగా మెకానికల్ ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్, కంప్యూటర్ సైన్స్, ఇనుస్ట్రుమెంటేషన్ ఇంజనీరింగ్ విభాగాలలో ఈ సమన్వయం అవసరమని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ డీన్ ప్రొఫెసర్ విజయశేఖర్ చెల్లబోయిన పేర్కొన్నారు. భారత ప్రభుత్వ శాస్త్ర సాంకేతిక విభాగం (డిఎస్‌టి) స్తుతి కార్యక్రమంలో భాగంగా స్థానిక గాయిత్రి విద్యా పరిషత్ ఇంజనీరింగ్ కళాశాలలో మెకానికల్ ఇంజనీరింగ్ లో విభిన్న పరిశోధనా అవకాశాలు శిక్షణా కార్యక్రమాన్ని బుధవారం ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. డీఎస్‌టి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ద్వారా ఆంధ్రప్రదేశ్ లోని ఎంపిక చేసిన ఇంజనీరింగ్ కళాశాలలో స్తుతి కార్యక్రమాన్ని అమలుచేస్తోందని ఆయన వెల్లడించారు. ఇంజనీరింగ్ పరిశోధనలలో కొత్త అంశాలపై నవతరం దృష్టి సారించాలని ఆయన పిలుపునిచ్చారు. గీతం స్తుతి ప్రాజెక్టు కోఆర్డినేటర్ డాక్టర్ బళ్ళ శ్రీనివాసప్రసాద్ మాట్లాడుతూ ఇంజనీరింగ్ సైన్స్ పరిశోధనలను ప్రోత్సహించడానికి అధ్యాపకులలో, విద్యార్థులలో అవగాహన పెంచడానికి డిఎస్‌టి ఆంధ్రప్రదేశ్ గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయాన్ని ఎంపిక చేసిందన్నారు. రాష్ట్రంలోని వివిధ కళాశాలలో వారం రోజుల పాటు ఈ శిక్షణా కార్యక్రమాలను ఏడాది పొడవునా నిర్వహి స్తామన్నారు. గాయిత్రి విద్యాపరిషత్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ (అటానమస్) డాక్టర ఎ బి కోటీశ్వరరావు, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం అధిపతి డాక్టర బి.గోవిందరావు, శిక్షణా కార్యక్రమ కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎమ్.అమృత, గీతం రీసెర్చి డైరెక్టర్ ప్రొఫెసర్ రాజా ఫణి పప్పు తదితరులు ప్రసంగించారు. మొదటి రోజు శిక్షణలో భాగంగా రోబోటిక్స్ లో వస్తున్న నూతన ఆవిష్కరణలపై డాక్టర్ సంజయ్ దర్వేకర్ ప్రసంగించారు.

విశాఖపట్నం వార్త
Thu, 07 April 2022
https://epaper.vaartha.com/c/67293689

# ఇంజినీరింగ్‌లో అంతర్విభాగ పరిశోధనలు కీలకం

కొమ్మాది: ఇంజినీరింగ్‌లో నూతన ఆవిష్కరణలకు అంతర్విభాగ పరిశోధనలు కీలకమని గీతం డీమ్డ్ విశ్వ విద్యాలయం ఇంజినీరింగ్ డీన్ ప్రొఫెసర్ విజయ్ శేఖర్ పేర్కొన్నారు. ముఖ్యంగా మెకానికల్, ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్ సైన్స్, ఇంజనీరింగ్ విభాగాల్లో ఈ సమన్వయం అవసరమన్నారు. భారత ప్రభుత్వ శాస్త్ర సాంకేతిక విభాగం (డీఎస్‌టీ) స్తుతి కార్యక్రమంలో భాగంగా స్థానిక గాయత్రి విద్యా పరిషత్ ఇంజినీరింగ్ కళాశాలలో మెకానికల్ ఇంజినీరింగ్‌లో విభిన్న పరిశోధనా అవకాశాలపై శిక్షణను బుధవారం ఆయన ప్రారంభించారు. గీతం ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో ఎంపిక చేసిన ఇంజినీరింగ్ కళాశాలల్లో స్తుతి కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో గాయత్రి కళాశాల ప్రిన్సిపల్ ఏబీ కోటేశ్వరరావు పాల్గొన్నారు.



జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభిస్తున్న విజయ్ శేఖర్

సాక్షి Thu, 07 April 2022
https://epaper.sakshi.com/c/67293600

ఈనాడు
epaper.eenadu.net

# ఇంజినీరింగ్‌లో అంతర్ విభాగ పరిశోధనలు కీలకం

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: ఇంజినీరింగ్‌లో నూతన ఆవిష్కరణలకు అంతర్ విభాగ పరిశోధనలు కీలకమని గీతం డీమ్డ్ వర్సిటీ ఇంజినీరింగ్ డీన్ ఆచార్య విజయశేఖర్ చెల్లబోయిన పేర్కొన్నారు. భారతప్రభుత్వ శాస్త్ర సాంకేతిక విభాగం (డీఎస్‌టీ) స్తుతి కార్యక్రమంలో భాగంగా కొమ్మాది గాయత్రీ విద్యా పరిషత్ (జీవీపీ) ఇంజినీరింగ్ కళాశాలలో మెకానికల్ ఇంజినీరింగ్ విభాగంలో విభిన్న పరిశోధనా అవకాశాలపై బుధవారం నుంచి నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. డీఎస్‌టీ గీతం ద్వారా ఆంధ్రప్రదేశ్‌లోని ఎంపిక చేసిన ఇంజినీరింగ్ కళాశాలల్లో స్తుతి కార్యక్రమాన్ని అమలు చేస్తోందన్నారు. డాక్టర్ బళ్ల శ్రీనివాసప్రసాద్, గాయత్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.కోటేశ్వరరావు తదితరులు కూడా మాట్లాడారు.



శిక్షణను ప్రారంభిస్తున్న ఆచార్య విజయశేఖర్

Date : 07/04/2022 EditionName : ANDHRA PRADESH( VISAKHAPATNAM )
PageNo : 05

# ఇంజనీరింగ్‌లో అంతర్ విభాగ పరిశోధనలు కీలకం

**సాగర్‌నగర్, ఏప్రిల్ 6:** ఇంజనీరింగ్‌లో నూతన ఆవిష్కరణలకు అంతర్ విభాగ పరిశోధనలు కీలకమని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ డీన్ ప్రొఫెసర్ విజయశేఖర్ చెల్లబోయిన తెలిపారు. భారత ప్రభుత్వ శాస్త్ర సాంకేతిక విభాగం (డీఎస్‌టీ) స్తుతి కార్యక్రమంలో భాగంగా స్థానిక గాయత్రి విద్యాపరిషత్ ఇంజనీరింగ్ కళాశాల మెకానికల్ ఇంజనీరింగ్‌లో విభిన్న పరిశోధన అవకాశాల శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెకానికల్, ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్, కంప్యూటర్ సైన్స్ , ఇనుస్ట్రుమెంటేషన్ ఇంజనీరింగ్ విభాగాల్లో సమన్వయం అవసరమన్నారు. డీఎస్‌టీ గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో ఎంపిక చేసిన ఇంజనీరింగ్ కళాశాలలో స్తుతి కార్యక్రమాన్ని అమలు చేస్తోందని ఆయన వెల్లడించారు. ఇంజనీరింగ్ పరిశోధనలలో కొత్త అంశాలపై నవతరం దృష్టి సారించాలని ఆయన సూచించారు. గీతం స్తుతి ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ డాక్టర్ బళ్ళ శ్రీనివాసప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలోని వివిధ కళాశాలలో వారం రోజుల పాటు ఈ శిక్షణ కార్యక్రమాలను ఏడాది పొడవునా నిర్వహిస్తామన్నారు. గాయత్రి విద్యాపరిషత్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ (అటానమస్) డాక్టర్ ఎ.బి.కోటేశ్వరరావు, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ బి.గోవిందరావు, శిక్షణ కార్యక్రమ కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎం.అమృత, గీతం రీసెర్చి డైరెక్టర్ ప్రొఫెసర్ రాజా ఫణిపప్పు తదితరులు ప్రసంగించారు.

ఈనాడు
epaper.eenadu.net

## ముగిసిన అధ్యాపకుల శిక్షణ

సాగర్‌నగర్, న్యూస్‌టుడే:గీతం డీమ్డ్ వర్సిటీ, గాయత్రీ ఇంజినీరింగ్ కళాశాల సంయుక్తంగా వారం రోజుల పాటు నిర్వహించిన అధ్యాపకుల శిక్షణ కార్యక్రమాలు బుధవారం ముగిశాయి. గీతం స్తుతి ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ డాక్టర్ బి.శ్రీనివాసప్రసాద్, డాక్టర్ బి.గోవింద రావు, డాక్టర్ ఎం.అమృత తదితరులు మాట్లాడుతూ వృత్తి నైపుణ్యంలో బాగంగా బోధన సిబ్బంది పాటించాల్సిన ముఖ్యాంశాలను వివరించారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి ధ్రువపత్రాలు అందజేశారు.

Date : 14/04/2022
EditionName : ANDHRA PRADESH( VISAKHAPATNAM )
PageNo : 05

# ముగిసిన శిక్షణ



సాగర్‌నగర్, ఏప్రిల్ 13, (ప్రభన్యూస్) :మెకానికల్ ఇంజినీరింగ్ రంగంలో విభిన్న పరిశోధనలకు గల అవకాశా లపై గీతం డీమ్డ్ విశ్వ విద్యాలయం,గాయిత్రి విద్యాపరిషత్ కాలేజీ ఆఫ్ ఇంజినీరింగ్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఏడు రోఉల అధ్యాపక శిక్షణ కార్యక్రమం బుధవారం ముగిసి ంది. గీతం స్తుతి ప్రాజెక్టు కోఆర్డినేటర్ డాక్టర్ బళ్ళ శ్రీనివాస్ ప్రసాద్, గాయిత్రి విద్యాపరిషత్ ఇంజినీరింగ్ విభాగం అధిపతి డాక్టర్ బి. గోవిందరావు,శిక్షణ కార్యక్రమ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం. అమృత పాల్గొని ప్రసంగించారు.

ఆంధ్రప్రభ Thu, 14 April
https://epaper.

# మెకానికల్ ఇంజనీరింగ్ పరిశోధనలపై స్తుతి కార్యక్రమం

రుషికొండ, ఏప్రిల్ **13**, ప్రభాతవార్త

మెకానికల్ ఇంజనీరింగ్ రంగంలో విభిన్న పరిశోధనలకు గల అవకాశాలపై గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం గాయిత్రి విద్యాపరిషత్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఏడు రోజుల అధ్యాపక శిక్షణ కార్యక్రమం బుధవారం ముగిసింది. గీతం స్తుతి ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ డాక్టర్ బళ్ళ శ్రీనివాసప్రసాద్, గాయిత్రి విద్యావరిషత్ ఇంజనీరింగ్ విభాగం అధిపతి డాక్టర బి.గోవిందరావు, శిక్షణ కార్యక్రమ కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎమ్.అమృత పాల్గొని ప్రసంగించారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికేట్‌లను అందజేశారు.

విశాఖపట్నం వార్త
Thu, 14 April 2022
https://epaper.vaartha.com/c/6743